## జల్లాలో అగ్రగామి విజయ్ విద్యాసంస్థలు



(ఇందూరువాణి బ్యూరో) నిజామాబాద్ ఏప్రిల్: 21, జిల్లాలో పాతికేళ్ళుగా విద్యా కుసుమాలను విరబూయిస్తోన్న విజయ్ పబ్లిక్ స్కూల్ జిల్లాలో అగ్రగామిగా నిలుస్తోంది. సంస్థ వ్యవస్థాపకురాలు అమృతలత 25 సంవత్సరాలుగా నిరంతరం శ్రమిస్తూ విజయ్ విద్యాసంస్థలు నెలకొల్పి జిల్లా పేరు ప్రఖ్యాతులను పెంచారు. ఇటీవలే విజయ్ పబ్లిక్ స్కూల్ రజతోత్సవాలు ఘనంగా జరిగాయి. విజయ్ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం అమృతలత విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలోతో పాటు మరో మూడు ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించారు. మహిళలకు పెద్ద పీటవేసి ఈ విద్యాసంస్థలను నడిపిస్తున్నారు. కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, ప్రిన్సిపాల్ టి. వసంత, వైస్ ప్రిన్సిపాల్ పి. సుజాతలు విద్యాసంస్థల్లో విద్యాభివృద్ధి కి సేవలందిస్తున్నారు. అమృతలత ఉత్తమ ఔత్సాహిక వేత్తగా రాష్ట్రస్థాయి అవార్డును కూడా అందుకున్నారు.

**ఇందూరువాణి**
**తేదీ: 22-4-2006**

16/06

## జాతీయస్థాయి క్రీడలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు




కంఠేశ్వర్, ఏప్రిల్ 26 (ఆన్‌లైన్): జాతీయస్థాయి డబుల్ వికెట్ క్రికెట్ పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు జె. సాయికిరణ్, ఎస్. రాజశేఖర్ ఎంపికయ్యారు. ఈ నెల 28 నుంచి మే 2వ తేదీ వరకు హర్యానాలోని గుర్‌గావ్‌లో సబ్ జూనియర్ (అండర్-16) డబుల్ వికెట్ క్రికెట్ నేషనల్ ఛాంపియన్‌షిప్ క్రీడలు జరుగనున్నాయి. ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను విజయ్ హైస్కూల్ సెక్రటరీ అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ పి. సుజాత అభినందించారు.

**ఆంధ్రజ్యోతి**
**తేదీ: 27-4-2006**

19/06

## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు




నిజామాబాద్ స్పోర్ట్స్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త): హర్యానాలోని గుర్‌గావ్‌లో జరుగనున్న సబ్ జూనియర్ అండర్-16 జాతీయ డబుల్ వికెట్ క్రికెట్ పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు సాయికిరణ్, రాజశేఖర్ ఎంపికైనట్లు విజయ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వసంతావివేక్ తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 28 నుండి వచ్చేనెల 2 వరకు జరుగనున్నాయన్నారు. జాతీయ సబ్ జూనియర్ క్రికెట్‌కు ఎంపికైన విద్యార్థులను, విజయ్ హైస్కూల్ సెక్రటరీ అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, వైస్ ప్రిన్సిపాల్ సుజాత అభినందించారు.

**వార్త**
**తేదీ: 27-4-2006**

20/06

## జాతీయ డబుల్ వికెట్ క్రికెట్‌కు రాష్ట్ర జట్టు ఎంపిక

నిజామాబాద్ స్పోర్ట్స్, ఏప్రిల్ 25 (ప్రభాత వార్త): హర్యానాలోని గుర్గావ్‌లో ఈ నెల 29 నుంచి మే 1 వరకు జరుగనున్న జాతీయస్థాయి డబుల్ క్రికెట్ టోర్నమెంట్‌కు రాష్ట్రజట్టును ఎంపిక చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ తెలిపారు. స్థానిక సి.ఎస్.ఐ పాఠశాల ఆవరణలో శిక్షణా శిబిరం నిర్వహించి ప్రతిభగల క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపికచేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు 5 రోజుల పాటు శిక్షణలో పాల్గొన్నారన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న రాష్ట్రజట్టు ఈ నెల హర్యానాకు బయలుదేరుతారన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం జిల్లా క్రీడా మండలిలో జిల్లా క్రికెట్ క్రీడాకారులకు కిట్స్‌ను అందజేశారు. జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు (వెంకులు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డి.ఎస్. ఆర్. ప్రసాద్, జ్ఞానేందర్, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి సురేందర్, పిఇటి అన్వర్ పాల్గొన్నారు. ఈ నెల 29 నుంచి ప్రారంభమయ్యే 2వ సబ్ జూనియర్ అండర్-16 బాలుర జాతీయ క్రికెట్ టోర్నీలో పాల్గొనె క్రీడాకారుల వివరాలు.......రాజశేఖర్, సాయికిరణ్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్).....

**వార్త**
**తేదీ: 26-4-2006**

17/06




## ఎన్.సి.సిలో సాయికిరణ్‌కు ప్రతిభ పురస్కారం



సాయికిరణ్‌కు బహుమతి అందజేస్తున్న కమాండర్ సుందర్ రాజన్

నిజామాబాద్ స్పోర్ట్స్, మే 10 (న్యూస్‌టుడే): విజయ్ హైస్కూల్ విద్యార్థి జె. సాయికిరణ్‌కు ఎన్.సి.సి.లో ప్రథమ పురస్కారం లభించింది. నాలుగో బెటాలియన్‌లో జూనియర్ విభాగంలో ప్రతిభావంతుల ఎంపికకు ఇటీవల ఆదిలాబాద్‌లో శిబిరాన్ని నిర్వహించారు. 12వ ఆంధ్రా బెటాలియన్ నుంచి జూనియర్ విభాగంలో సాయికిరణ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం ఎన్.సి.సి. కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రూప్ కమాండర్ సుందర్‌రాజన్ సాయికిరణ్‌కు ప్రతిభా పురస్కారంలో భాగంగా మూడు వేల నగదు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాండింగ్ అధికారి దుర్గాప్రసాద్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు. విజయ్ హైస్కూల్ కార్యదర్శి అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతావివేక్, వైస్ ప్రిన్సిపాల్ సుజాతలు జె. సాయికిరణ్‌ను అభినందించారు.

**ఈనాడు**
**తేదీ: 11-5-2006**

21/06

## 28న సీనియర్ ఖోఖో జట్టు ఎంపిక

నిజామాబాద్ స్పోర్ట్స్, ఏప్రిల్ 25 (న్యూస్‌టుడే): అంతర్ జిల్లా సీనియర్ ఖో-ఖో పోటీలలో పాల్గొనే నిజామాబాద్ జిల్లా జట్టును ఈ నెల ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు................

డబుల్ వికెట్ క్రికెట్ జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రజట్టు:

హర్యానాలోని గుర్‌గావ్‌లో జరిగే రెండో సబ్ జూనియర్ (అండర్-16) డబుల్ వికెట్ క్రికెట్ నేషనల్ ఛాంపియన్‌షిప్ క్రీడల్లో పాల్గొనె జట్టును ఎంపికచేసినట్లు ఆంధ్రప్రదేశ్ డబుల్ వికెట్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ తెలిపారు. ఎంపికైనవారిలో................ రాజశేఖర్, సాయికిరణ్ (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)లు ఉన్నారు. ఈ జట్టుకు కోచ్‌గా మేనేజర్ ఎస్. సురేందర్ వ్యవహరి స్తారు.

**ఈనాడు**
**తేదీ: 26-4-2006**

18/06







